## సూళ్ళూరుపేట ఓట్ల వివరం

8వ పేజీ కొరవ

| పోలింగ్ బూ.నె | పేరు | పోలైనవి | కాంగ్రెస్ | తె.దే | మెజార్టీ కాంగ్రెస్ | మెజార్టీ తె.దే |
|---|---|---|---|---|---|---|
| 155 | తడకండ్రిగ | 566 | 232 | 261 | - | 29 |
| 156 | తడకండ్రిగ | 576 | 255 | 194 | 151 | - |
| 157 | తడ | 837 | 480 | 332 | 148 | - |
| 158 | తడ | 797 | 435 | 290 | 145 | - |
| 159 | వెండోడు | 1006 | 628 | 349 | 279 | - |
| 160 | ఇరకం | 400 | 327 | 59 | 268 | - |
| 161 | పాళెంతోపుకుప్పం | 679 | 430 | 211 | 219 | - |
| 162 | పూండి | 818 | 390 | 371 | 19 | - |
| 163 | కారూరు | 1077 | 579 | 395 | 184 | - |
| 164 | కారూరుమిట్ట | 970 | 550 | 320 | 230 | - |
| 165 | బి.వి.పాళెం | 934 | 500 | 350 | 150 | - |
| 166 | ఫకీరుకండ్రిగ | 798 | 468 | 232 | 236 | - |
| 167 | రామాపురం | 685 | 403 | 223 | 180 | - |
| 168 | వెంకటాద్రిపాళెం | 924 | 506 | 295 | 211 | - |
| 169 | రామాపురంకుప్పం | 728 | 351 | 326 | 25 | - |
| 170 | షార్ | 489 | 295 | 182 | 113 | - |
| 171 | షార్ | 924 | 388 | 475 | - | 87 |
| 172 | షార్ | 515 | 228 | 259 | - | 31 |
| 173 | షార్ | 581 | 298 | 261 | 37 | - |

## నక్సల్స్

మొదటి పేజీ కొరవ

లను నేరుగా పేరు చెప్పి మరీ తిట్టి పోశారు. విప్లవ వీరుల దుర్మరణానికి కారకులైన వారిని వదిలి పెట్టేది లేదని చెప్పారు. ఈ ప్రసంగాలు, ప్రకటనలు, హెచ్చరికలు, బెదిరింపులు పోలీసులను కలవర పరుస్తున్నాయి. పీపుల్స్‌వార్ ప్రతినిధులు తమను, తమ శాఖను ఇంత స్వేచ్ఛగా, ఇంత బహిరంగంగా దూషించే అవకాశం కల్పిస్తే ప్రజలలో తమ పరువు పోతుందని; రేపు మళ్లీ వారితో పోరుకు సిద్ధపడవలసి వస్తే చాలా సమస్యలు ఎదుర్కోవలసి వుంటుందని భయపడుతున్నారు పోలీసులు. పైస్థాయి అధికారులలో కంటే గ్రామాలలో ప్రాణాలకు తెగించి, నేరుగా తుపాకి పట్టుకుని తిరిగే కానిస్టేబుళ్లలో ఆవేదన మరింత జాస్తిగా రగులుకుంటున్నది. వీరి దృష్టిలో నక్సలైట్లు వృత్తి పరమైన శత్రువులు; ప్రభుత్వం తమ బాధలు పట్టించుకోకుండా తమ శత్రువులకు తాము బందోబస్తు డ్యూటీ చేయవలసిన అవమానకర పరిస్థితి కల్పించిందనేది వీరి ఆవేదనకు కారణం.

ఈ సభలో ఉపన్యాసాలకు వాడిన భాష పట్ల సాధారణ ప్రజలలో సైతం వ్యతిరేకత కన్పిస్తున్నది. రాజకీయ ప్రత్యర్థుల మీద అంతటి పరుష పదజాలం వాడవలసిన అవసరం ఏమిటి అన్నది వీరి ప్రశ్న. మొత్తం సభ టివి ఛానళ్లలో ప్రసారం కావడంతో రాష్ట్రం మొత్తం మీద ప్రజలు నక్సలైట్ల మీద ఒక అభిప్రాయం ఏర్పరచుకోవడానికి అవకాశం ఏర్పడింది. తెచ్చి పెట్టుకున్న ఆవేశంతో ఉపన్యాసకులు చేసిన ప్రసంగాలు ప్రజలను ఆకర్షించలేక పోయాయన్నది నిజం. నక్సల్ ఉద్యమంలో తిట్టు కవిత్వం కొత్త కాదు. తెలుగు సాహిత్యంలో దిగంబర కవిత్వం పుట్టింది ఇందుకోసమే. కానీ ప్రజలు దానిని హర్షించలేదు; అందువల్లనే అది తాటాకు మంట వలె చల్లారి పోయింది. ఆ అనుభవాన్ని మరిచి కేవలం తిట్లతో ప్రజలను రెచ్చ గొట్టచూశారు ప్రసంగీకులు. దానివల్ల వారికి జరిగిన లాభం కంటే నష్టం ఎక్కువ అన్నది వాస్తవం.

అయితే నక్సల్స్ భావన వేరు.

కొత్తగా తమ ఉద్యమానికి కార్యకర్తలను ఆకర్షించాలంటే - వారిలో విశ్వాసం కల్గించడం అవసరం. పోలీసులను ఎదిరించి నిలువగలమన్న నమ్మకాన్ని ఎంత ఎక్కువగా కల్పిస్తే అంత ఎక్కువగా కొత్త వారు విశ్వాసంతో తమ వద్దకు వస్తారు. పోలీసులను, ప్రభుత్వ నేతలను తిట్టడం వల్ల వారికి కలిగే లాభం అది. సాధారణ మేధావి వర్గాలలో భాష పట్ల అసంతృప్తి వల్ల కలిగే నష్టం కంటే కార్యకర్తల సమీకరణ వల్ల కలిగే లాభం ఎక్కువ అన్నది వారి అభిప్రాయం.

ఇదిలా వుంటే రాష్ట్ర ప్రభుత్వం నక్సలైట్లకు ఇంతటి స్వేచ్ఛ కల్పించడం సమంజసమా అన్న చర్చ మొదలైంది. వరంగల్ సభ తర్వాత కాంగ్రెస్ శాసన సభ్యులు పలువురు అసెంబ్లీ లాబీలలోనే తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాజశేఖరరెడ్డి నిర్ణయం వల్ల రాష్ట్రంలో తీవ్ర వాద సమస్య తొలగి పోవడం సంగతి అటుంచి; అదుపు చేయడానికి వీలులేని స్థాయిలో బలపడి పోతుందన్న భయాన్ని వ్యక్తం చేశారు వీరు. తెలుగుదేశం ఎమ్మెల్యేలైతే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అరాచకంలోకి నెడుతుందని విమర్శిస్తున్నారు. ఇదే ప్రకారం మరొక మూడు నెలలు నక్సలైట్లను స్వేచ్ఛగా వదిలి వేస్తే సగం జిల్లాలలో వారి కేడర్ పది పదిహేను రెట్లు పెరిగి పోతుందని; ఆయుధ సేకరణ కూడా విస్తారంగా సాగుతుందని; అప్పుడిక ఎవరి ప్రాణాలకు బాధ్యత వుండదని వీరు మాట్లాడుతున్నారు. అయితే ఎవరికీ కూడా తమ అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేసే సాహసం లేదు. నక్సల్స్‌తో పేచీ పెట్టుకుంటే తమ ప్రాణాలకే ప్రమాదం అన్న భయం అందుకు కారణం. ఆ భయంతోనే రాష్ట్రంలోని అన్ని ప్రధాన దినపత్రికలూ వరంగల్ సభలో నక్సల్స్ తిట్ల పురాణాన్ని వదిలి వేశాయి. ఒక్క పత్రిక కూడా దీని మీద వ్యాఖ్యానించడానికి సాహసించలేదు. రామోజీరావును పేరు పెట్టి తిట్టినా కూడా ఈనాడు తెలియనట్లే వుండి పోయింది. ఆయన యాజమాన్యాలకు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల[…] ఆస్తిపాస్తులు వుండడమే అందు[…] కారణం.

## నెల్లూరు ముచ్చట్ల[…]

6వ పేజీ కొరవ

కార్డులు 26వ తేదీ బ్యాంకు అధికారుల[…] అందజేశారు. బ్యాంకు ఆవరణల[…] ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంల[…] జిల్లా పరిషత్ కొత్త సిఇఓ విశ్వనాధరె[…] కిసాన్ కార్డులు రైతులకు అందజేశార[…] 60 మంది రైతులకు 85 లక్ష[…] రూపాయల విలువ గల కార్డులు పంపిణ[…] చేశారు. ఈ సందర్భంగా బ్యాంక[…] సీనియర్ మేనేజర్ కె.ఎల్.ఎన్.ప్రసాద[…] మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ ఇండియ[…] ద్వారా వ్యాపారస్తులు కంటే రైతుల[…] ఎక్కువ శాతం రుణాలు మంజూర[…] చేస్తుందని చెప్పారు. ఈ సంవత్సరం[…] అదనంగా 3 కోట్ల రూపాయలు రైతులక[…] రుణాలు మంజూరు చేయడానికి అధికారులు అనుమతిచ్చారని చెప్పారు.




